



# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక







సంపుటి: 01 సంచిక : 245. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.18.06.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# బనకచర్లపై తాడోపేడో

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏపీతో తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే పలుమార్లు లేఖలు రాసిన సర్కారు, ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసింది. సీడబ్ల్యూసీకి ఫిర్యాదు చేసింది. అయినా బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ సర్కారు రూ. 82 వేల కోట్లతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను తయారు చేసింది. కేంద్ర జలశక్తి శాఖతోపాటు సీడబ్ల్యూసీకి పంపినట్టు సమాచారం. అయితే బనకచర్ల డీపీఆర్ తమకు అందలేదని సీడబ్ల్యూసీ చెబుతున్నది. సీడబ్ల్యూసీ, తెలంగాణ నీటిపారుదల శాఖల మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు నడుస్తున్నాయి. ట్రిబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ సర్కారు చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి లేఖల ద్వారా అభ్యంతరాలను చెప్పారు. సీఎం రేవంత్ ఉత్తరాలు రాశారు. జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను సైతం కలిశారు. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలంగాణ సర్కారు అంచనా. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అ అంశాల ఆధారంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యాచరణకు దిగింది. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. దీనికి సీఎం రేవంత్‌తోపాటు కేంద్ర మంత్రులు జి కిషన్‌రెడ్డి, బండి సంజరుని సైతం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆహ్వానించారు. బనకచర్ల డీపీఆర్‌కు కేంద్ర జల సంఘం అనుమతులు ఇవ్వకుండా అడ్డుకునేందుకు ఎంపీలకు ప్రత్యేకంగా పీపీటీ ఇస్తున్నట్టు తెలిసింది. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కేంద్ర మంత్రి



సీఆర్ పాటిల్‌ను ఈనెల 3న కలిసిన సంగతి తెలిసిందే. ఇందుకు సదరు కేంద్ర మంత్రి స్పందిస్తూ డీపీఆర్ ఇంకా అందలేదనీ, అది వచ్చాక నీటి కేటాయింపుల్లో ప్రస్తుతం ఉన్న మార్గదర్శకాలు, ట్రిబ్యునల్ తీర్పులు, అంతర్ రాష్ట్ర ఒప్పందాలతోపాటు 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాలను పరిగణనలోకి తీసుకున్నాకే సమీక్షిస్తామని సర్కారు అంటున్నది. కాగా బనకచర్ల విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు ఇప్పటికే అసహనం వ్యక్తం చేశారు. మిగులు జలాలను వాడుకుంటే తెలంగాణ వారికి అభ్యంతరం ఎందుకంటూ మీడియాతో వ్యాఖ్యలు చేశారు. బనకచర్లకు కేంద్రం సానుకూలంగా ఉందనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో పార్లమెంటు ఎంపీలతో పీపీటీని ఏర్పాటు చేసినట్టు మంత్రి ఉత్తమ్ తెలియజేశారు.

# మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్ ఏసీబీకి ఇవ్వొద్దు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్ ఏసీబీకి ఇవ్వాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు న్యాయవాదుల బృందం సూచించింది. ప్రభుత్వ లావాదేవీలకు సంబంధించి ఎలాంటి కోర్టు తీర్పు లేనప్పుడు మొబైల్ ఫోన్లు అడిగే హక్కు ఏసీబీకి లేదనీ, గతంలో హైకోర్టు, సుప్రీంకోర్టులు ఇచ్చిన తీర్పులను వారు ప్రస్తావించారు. ఫార్ములాఈకార్ రేస్ విచారణ సందర్భంగా కేటీఆర్ మొబైల్ ఫోన్లతో పాటు ల్యాప్‌టాప్ ఇవ్వాలన్న ఏసీబీ అంశంపై ఆయన న్యాయవాదులతో కలిసి చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ప్రాథమికంగా కేటీఆర్ న్యాయవాదులు పేర్కొన్న దాని ప్రకారం ప్రస్తుతం నడుస్తున్న విచారణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో నిర్వహించిన క్రీడా కార్యక్రమానికి సంబంధించినది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత రేసు నిర్వహణ పూర్తిగా అధికారుల యంత్రాంగం ద్వారా సాగింది. ఇందులో కేటీఆర్ నిర్ణయానికి మినహా వ్యక్తిగతంగా పరిమిత పాత్ర మాత్రమే వహించారు.

ఫార్ములా ఈ కార్ రేస్ కేసు అనేది ప్రభుత్వ లావాదేవీకి సంబంధించినదే తప్ప, వ్యక్తిగత సంభాషణకు సంబంధించినది కాదని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ అంశానికి సంబంధించిన అవగాహన ఒప్పందాలతో పాటు ఆయా సంస్థలతో జరిగిన ఒప్పందాలన్నీ ప్రభుత్వానికి అందుబాటులో ఉన్నాయనీ, జరిగిన ప్రతి నగదు లావాదేవీ అధికారికంగా బ్యాంకుల ద్వారా జరిగినప్పుడు, అప్పట్లో మంత్రిగా ఉన్న కేటీఆర్ వ్యక్తిగత సమాచారం అడిగే హక్కు ఏసీబీకి లేదని వారు తెలిపారు. ఇవన్నీ ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న సమయంలో కేవలం రాజకీయ వేధింపుల కోణంలో మొబైల్ ఫోన్ అడగడం వెనుక న్యాయసమ్మతమైన కారణాలు లేవని న్యాయవాదులు పేర్కొన్నారు. విచారణ సంస్థలు ఒక పౌరుడి నుంచి సేకరించిన సమాచారాన్ని తిరిగిఅదే పౌరునిపై వాడే కుట్ర చేయడం అన్యాయమని గతంలో హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చిందని న్యాయవాదులు గుర్తుచేశారు. పైగా, వ్యక్తిగతంగా

వాడే ఫోన్లను ఎలాంటి కోర్టు తీర్పు లేకుండా, వాటితో నేరుగా ఆరోపణల సంబంధం లేనప్పుడు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అంతేకాక, భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం,ఐటీ చట్టం ప్రకారం, ప్రైవసీ హక్కులకు విఘాతం కలిగించేలా ఉంటుందన్నారు. ఈ చట్టాల ప్రకారం కేవలంకోర్టు తీర్పుఉన్నప్పుడు మాత్రమే విచారణ సంస్థలు మొబైల్, ల్యాప్ టాప్ లాంటి పర్సనల్ డివైసులు అడగవచ్చని వివరించారు.

# రూ.3,696 కోట్లతో 'ఉపాధి హామీ'

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాబోయే ఆర్థిక సంవత్సరానికి (2025-26) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్)లో 3,696.00 కోట్ల నిధులతో పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. చేపట్టబోయే పనుల ప్రణాళికలు రూపొందించాలని ఈ మేరకు పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పశువుల కొట్టాలు, బావుల తవ్వకం, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, నీటి కుంటలు తదితర మొత్తం 17రకాల పనులను ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు ఇప్పటి నుంచే అధికారులు చిత్త శుద్ధితో పని చేయాలని సంబంధిత అధికారులకు సర్కార్ దిశానిర్దేశం చేసింది. "మహిళాశక్తి-ఉపాధి భరోసా" కింద రూ.293 కోట్లతో రాష్ట్రంలో 24,500 స్వయం సహాయక సంఘాలకు పనులు కల్పించనున్నారు. 11,400 పశువుల కొట్టాలు. 2,850 పచ్చిరొట్ట ఎరువుల తయారీకి అజోల పిట్లు, 5,700 వర్మి కంపోస్ట్ %-% వాన పాముల ఎరువుల తయారీకి తొట్లను నిర్మించాలని ప్రతిపాదించారు. 28,500 ఎకరాల్లో చిన్న, సన్నకారు రైతుల బీడు భూములను సాగులోకి తీసుకు రానున్నారు. 28.50 కోట్ల నిధులతో మండలానికి ఐదు చొప్పున 2,850 కోళ్ళ షెడ్ల నిర్మాణాలను చేపట్టనున్నారు. "పొలం బాటలు" కార్యక్రమం కింద ప్రతి నియోజక వర్గానికి రూ.2 కోట్లతో 1,920 కిలో మీటర్ల వ్యవసాయ పనులకు బాటలు వేయనున్నారు. "ఫల వనాలు-పండ్ల తోటల పెంపకం" కింద 5,700 ఎకరాల్లో 34.20 కోట్లతో పండ్లతో టల పెంపకం, రూ.68.40 కోట్ల నిధులతో నర్సరీల ద్వారా ఈత మొక్క లను పెంచనున్నారు. "జలనిధి" (వర్షపు నీటిని ఒడిసి పట్టడం) కార్యక్రమం కింద రాష్ట్రంలో రూ.458.85 కోట్లతో 31,920 నీటి నిల్వ, సంరక్షణ పనులను చేపట్టడానికి ప్రణాళికలను సిద్ధం చేశారు. 570 చెక్ డ్యాములు, 2,850 ఊట కుంటలు, 5,700 ఫామ్ పాండ్స్ (పంట కుంటలు), 2,850 బోర్ వెల్ రీఛార్జి గుంతల నిర్మాణం, 570 వ్యవసాయ బావుల నిర్మాణం చేయను న్నారు. అలాగే వ్యవసాయ ఉత్పాదకతను పెంచే లక్ష్యంగా రూ.646.30 కోట్లతో భూసారం పెంచే పనులను చేపట్టనున్నారు. "గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన" కింద రూ.1095 కోట్ల నిధులతో ఇంకుడు గుంతలు, బాలికలకు మరుగుదొడ్లు, 570 కిలోమీటర్ల అంతర్గత సిమెంట్, కాంక్రీట్ రోడ్లు, 1,140 గ్రామ పంచాయతీ భవనాలు, 1,140 అంగన్వాడీ భవనాలు, 1. 14,000 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నారు.

గతేడాది 12.23 కోట్ల పనిదినాలు

గతేడాది రూ.4,529.07 కోట్లతో 12.23 కోట్ల పని దినాలను ఉపాధి హామీ చట్టం ద్వారా కల్పించారు. రాష్ట్రంలో జాబ్‌కార్డ్ ఉన్న వారందరికీ సగటున 45.82 పని దినాలను ప్రభుత్వం కల్పించింది. ఇందులో వేతనా లకు సంబంధించి రూ.2614.3 కోట్లు, మెటీరియల్ కోసం రూ. 1685.52 కోట్లు, నిర్వహణ వ్యయం రూ. 229.25 కోట్లు ఖర్చు చేశారు. సగటున రూ.213ను రాష్ట్రంలోని జాబ్‌కార్డ్‌దారులు రోజువారీ వేతనంగా పొందారు.

# జనగణనతోపాటు కులగణన చేపట్టాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కేంద్ర ప్రభుత్వం జనగణనతోపాటు కులగణన చేపట్టాలని మాజీ ఎంపీ వి. హనుమంతరావు డిమాండ్ చేశారు. కులగణన చేపట్టకపోతే కేంద్ర ప్రభుత్వంతో యుద్ధం చేస్తామని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. జనగణనతో బీసీలకేం లాభమని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఎనుముల రేవంత్‌రెడ్డి కూడా బీసీల అభివృద్ధి కోసం ఆలోచిస్తున్నారని చెప్పారు. తానూ బీసీనే అంటూ చెబుతున్న ప్రధాని మోడీ వారి గురించి మాట్లాడటం లేదన్నారు. జనగణన వల్ల బీజేపీకి లాభం తప్ప బీసీలకు లాభం లేదని స్పష్టం చేశారు. కులగణన కోసం అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



కేటీఆర్‌కు జైలు ఫోబియా పట్టుకుంది : టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ హస్తం ఉండటంతోనే ఆయనకు జైలు ఫోబియా పట్టుకుందని టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అందుకు ఆయన వ్యవహరిస్తున్న తీరు, మాట్లాడుతున్న మాటలు, చేస్తున్న విమర్శలే నిదర్శనమన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కార్పొరేషన్ చైర్మెన్లు చల్లా నర్సింహారెడ్డి, తిరుపతితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేటీఆర్ రాజ్యాంగ వ్యవస్థలను అవమానించేలా మాట్లాడుతున్నారని చెప్పారు. ఫార్ములా వన్ రేసులో ఆయన తప్పు చేయకపోతే విచారణకు ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నించారు. అధికార మదంతో ఫోన్లు ట్యాప్ చేసి నిస్సిగ్గుగా వ్యవహరించారని తెలిపారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలంటూ కేటీఆర్‌కు సూచించారు.


# ఘనంగా శ్రీచైతన్య ఐరావత్ చాంపియన్స్ వేడుక

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: శ్రీచైతన్య విద్యాసంస్థల ఐరావత్ చాంపియన్స్ వేడుక మంగళవారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. విశిష్ట అతిథులుగా ప్రపంచ చెస్ చాంపియన్ గుకేశ్ దొమ్మరాజు, సినీనటుడు అడివి శేష్ హాజరయ్యారు. గౌరవ అతిథులుగా శ్రీచైతన్య డైరెక్టర్లు శ్రీధర్ యలమంచిలి, సుష్మా బొప్పన, సీమ బొప్పన పాల్గొన్నారు. గుకేశ్ ప్రస్తుతం శ్రీచైతన్య విద్యాసంస్థల బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న విషయం తెలిసిందే. జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన ఐఐటీ జేఈఈ, నీట్-2025 ఫలితాల్లో మరోసారి ఆలిండియా నెంబర్‌వన్‌గా శ్రీచైతన్య విద్యాసంస్థ నిలిచింది. ఈ సందర్భంగా ఐరావత్ చాంపియన్స్ వేడుకను నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య విద్యార్థులు, ర్యాంకర్లు, అధ్యాపకులు హాజరయ్యారు. ర్యాంకర్లను సన్మానించారు. ఈ సందర్భంగా గుకేశ్ మాట్లాడుతూ చదరంగం మాదిరిగానే జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షల విజయానికి వ్యూహాత్మక ఆలోచన, క్రమశిక్షణ, మానసిక స్థైర్యం ఎంతో అవసరమని అన్నారు. అడివి శేష్ మాట్లాడుతూ ఈ విజయాల వెనుక ఉన్న ప్రణాళిక, అంకితభావం అభినందనీయమని చెప్పారు.




ఇంజినీరింగ్, మెడికల్ రంగాల్లో దేశవ్యాప్తంగా ప్రతిభావంతులను అందిస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థలు, మార్గదర్శక శక్తిగా నిలుస్తున్నాయని అన్నారు.

# మూడు ఎకరాల్లోపు రైతులకు 'రైతు భరోసా'




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మూడు ఎకరాల్లోపు భూమి ఉన్న 10.45 లక్షల మంది రైతులకుగానూ రూ. 1,551.89 కోట్లు విడుదల చేసినట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఎకరాలతో సంబంధం లేకుండా త్వరలోనే మిగతా రైతులకు కూడా 'రైతు భరోసా' అందుతుందనీ, ఎవరూ నిరాశ పడాల్సిన అవసరం లేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సహాయ పరికరాల దరఖాస్తు గడువు పొడిగించాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: వికలాంగులు సహాయ పరికరాలు పొందేందుకు దరఖాస్తు గడువు ఈనెల 30వరకు పొడిగించాలని, నాణ్యత కలిగిన పరికరాలు పంపిణీ చేయాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ మలక్‌పేట్‌లోని వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రతినిధుల బృందం డైరెక్టర్‌కు వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు సహాయ పరికరాలు పంపిణీ చేయడానికి రూ.35కోట్లు విడుదల చేసిందన్నారు.అయితే, దరఖాస్తు గడువు 11 రోజులు మాత్రమే ఎలా పెడతారని ప్రశ్నించారు. కులం, ఆదాయం సర్టిఫికెట్స్ జత చేయాలనే నిబంధన వల్ల తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. తహసీల్దార్ నుంచి సర్టిఫికెట్ పొందాలంటే కనీసం 15 రోజుల సమయం పడుతుందనే విషయం అధికారులకు తెలియదా? అని ప్రశ్నించారు. నిరుద్యోగుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ మాత్రమే తీసుకోవాలని, అన్‌ఎంప్లాయి సర్టిఫికెట్ నిబంధన తీసేయాలని డిమాండ్ చేశారు. సకలాంగులకు అమలవుతున్న పథకాలకు లేని నిబంధనలు వికలాంగులకు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. నాణ్యత కలిగిన పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో పంపిణీ చేసిన మోటారైజ్డ్ వెహికిల్స్, వీల్‌చైర్స్‌కు



సర్వీస్ సౌకర్యం లేకపోవడం వల్ల నిరుపయోగంగా మారుతున్నాయన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉండటంతో వికలాంగులు మీ సేవా కార్యాలయల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. చదువుతో సంబంధం లేకుండా 40 శాతం వైకల్యం ఉన్న వాళ్లందరికీ మోటారైజ్డ్ వాహనాలు మంజూరు చేస్తామని చెప్పిన అధికారులు.. దరఖాస్తు చేయడానికి మీ సేవా కేంద్రాలకు వెళ్తే అఫిడవిట్ జత చేయాలని నిబంధన పెట్టడం మోసం చేయడమే అవుతుందన్నారు. ఈనెల 30వరకు దరఖాస్తుకు గడువు పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి జెర్కొని రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.శశికళ, కె.చంద్రమోహన్, ఎ.భుజంగా రెడ్డి, జె.మల్లేష్, యాదయ్య, నాయకులు శివ, ఉషా, రమేష్, లావణ్య, లక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కి షాక్

## కాంగ్రెస్ పార్టీ చేరిన నేరడిగొండ మండల వివిధ గ్రామాల బిఆర్ఎస్ యువనాయకులు

## కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్......

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బి నేరడిగొండ మండలంలోని క్యాంప్ కార్యాలయంలో నేరడిగొండ మండలం యువ నాయకులు దయాకర్ ఈ రోజు ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో యువకులు రఘు, సాయి, శృతిన్, మురళీ, కన్నా, శివ, సిద్దు, క్రాంతి, రోహిత్, సీమంతు, అది, సాయి, సన్నీ వారు మాట్లాడుతూ యువకులకు ప్రాధాన్యత కాంగ్రెస్ పార్టీలోనే ఉందని, బిఆర్ఎస్ పార్టీ మాటలకే పరిమితమైందనీ దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని ఉద్యోగాలు ఒకే సంవత్సరంలో రేవంత్ రెడ్డి కల్పించడం జరిగిందన్నారు మరియు నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగులను ఆదుకోవాలనే రేవంతన్న సంకల్పం నచ్చే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువకులకు పెద్దపీట వేస్తామని రాబోయే కాలం యువకులది అని ,ఖచ్చితంగా చేరిన వారిని పార్టీలో సమోచిత స్థానం కల్పిస్తామని అందరం కలిసి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో కష్టపడాలని యువకులకు సూచించారు ఈ కార్యక్రమంలో నేరడిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆడే వసంతరావు, బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, పసుల చంటి ,రమేష్, మౌలానా, సద్దాం, మాజీ బోథ్ MPTC కురుమే మహేందర్ ఉన్నారు



కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించిన ఆడే గజేందర్

## పూర్వ విద్యార్థుల ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రీన్ బోర్డుల అందజేత...

### . హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు విద్యార్థులు



గ్రీన్ బోర్డులను పూర్వ విద్యార్థులు పాఠశాలకు విరాళంగా తాసిల్దార్ ఎస్సై చేతులమీదుగా అందజేస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి) జూన్ 17 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎనిమిది గ్రీన్ బోర్డులను ఇదే పాఠశాల 1998-99 విద్యా సంవత్సర పూర్వ విద్యార్థులు సమకూర్చారు. ఈ బోర్డులను ఈ విద్యా సంవత్సర ప్రారంభ దశలోనే ఏర్పాటు చేసి ఒక కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ శ్రీకాంత్ మరియు ఎస్సై సాయికిరణ్ ద్వారా పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు మోతీలాల్, శంకర్,అశోక్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ చందా మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : లక్ష్మణ్ చందా మండలం బాబాపూర్, రాచాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు. అనంతరం గ్రామాల్లోని లబ్ధిదారులకు బాబాపూర్(30), రాచాపూర్(33) ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షులు చిన్నయ్య, నాయకులు తాజా మాజీ ఎంపీపీ అడ్వాల పద్మా రమేష్, మాజీ ఎంపీటీసీ పోషెట్టి, మోహన్ రెడ్డి,జీవన్ రెడ్డి, గంగారెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజేశ్వర్, మల్లేష్, లక్ష్మణ్, లింగ గౌడ్, లక్ష్మణ్, పోషెట్టి, పోషెట్టి, పెంటాజి, రాజన్న, బోర్రన్న, పోషెట్టి, మధు, సురేష్,సురేష్, నరేష్, పురుషోత్తం, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలు పనిలో కాదు పాఠశాలలో ఉండాలి..

### పిల్లలు బడిలో పెద్దలు పనిలో

### చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్

### కొనసాగుతున్న బాల కార్మికుల గుర్తింపు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బడీడు పిల్లలు పనిలో కాదు పాఠాశాలల్లో ఉండాలనే కలెక్టర్ ఆదేశాల మేరకు బాల కార్మికులను గుర్తిస్తున్నామని చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలో ఆయా రెస్టాంటరెన్స్, పండ్లు, స్క్రాప్ దుకాణాల్లో తనిఖీ చేశారు. బాల కార్మికులను గుర్తించి తల్లిదండ్రులతో పాటు వ్యాపారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గుర్తించిన బడీడు పిల్లలను వారు ఉంటున్న కాలనీల్లోని సమీప ప్రభుత్వ పాఠశాలు, కేజీబీవీల్లో చేర్పించారు. ఈ సందర్భంగా చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ... బాల కార్మిక వ్యవస్థను నిర్మిలించేందుకు బాలల పరిరక్షణ సమితి కృషి చేస్తుందన్నారు. కలెక్టర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు దుకాణాల్లో తనిఖీ చేసి వారిని గుర్తిస్తున్నామన్నారు. బడీడు పిల్లలను వారు ఉంటున్న కాలనీల సమీపంలో గల పాఠశాలల్లో చేర్పిస్తున్నామన్నారు. బడిబయట ఉండకుండా వారి భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వ్యాపారులు కూడా చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్ట పరంగా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. తల్లిదండ్రులు



కూడా వారి పిల్లలను పాఠశాల్లో చేర్పించి వారికి విద్య బుద్దులు నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై అనిత, కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ సుదీప్ రెడ్డి, అవుట్ రిచ్ వర్కర్ ఆశ్వీని, చైల్డ్ లైన్ కేస్ వర్కర్ రామకృష్ణ, సీఆర్పీ భానుప్రకాష్, షూర్ ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ కె.వినోద్, కానిస్టేబుల్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : సొన్ మండలం సిద్దులకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని 23 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ నిధుల ద్వారా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్,

సరికెల గంగన్న మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, మహిపాల్ రెడ్డి, నోముల గంగారెడ్డి, నర్సారెడ్డి, భూమేష్, సంతోష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నవీన్ రెడ్డి, సాయన్న, గంగన్న, సురేష్ , తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ ఎమ్మెల్యే, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెడ్మ బొజ్జు జన్మదిన వేడుకలు ఉట్నూర్ HKGN కన్వెన్షన్ లో ఘనంగా జరిగాయి



జన్మదిన సందర్భంగా శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఖానాపూర్ ఎమ్మెల్యే, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెడ్మ బొజ్జు జన్మదిన వేడుకలు ఉట్నూర్ HKGN కన్వెన్షన్ లో ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వెడ్మ బొజ్జు పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించడం జరిగింది. నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ప్రజా జీవితంలో ఉండాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరికొండ మండల అధ్యక్షులు ఇమామ్, గుడిహత్నూర్ మండల అధ్యక్షులు మల్యాల కరుణాకర్, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మావల మండల వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, సినియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, యాకుబ్ భాయ్, కుదురుపాక సురేష్, గౌతమ్, మాధవ్ రావు పాటిల్,తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని అర్హులకు తప్పకుండా ఇళ్లు. ఇందిరమ్మ ఇండ్లపై జిల్లా కలెక్టర్ స్పష్టత



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. కడెం మండలం లింగాపూర్ గ్రామంలో కొందరు గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్ల కోసం ధర్నా చేసిన విషయంపై స్పందిస్తూ, మంగళవారం సాయంత్రం ఆమె ప్రకటన విడుదల చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులైన నిరుపేదలను గుర్తించి దశలవారీగా ఇండ్లను కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం జాబితాలో లేనివారిలో అర్హులు ఉంటే, వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని కలెక్టర్ పునరుద్ఘాటించారు.

## పుకార్లను నమ్మవద్దు - విద్యార్థుల తరగతులు యథావిధిగా కొనసాగుతున్నాయి: జిల్లా కలెక్టర్



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ : ఖానాపూర్ మండలంలోని రాజుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల గేటుకు సోమవారం కాంట్రాక్టర్ తాళం వేసిన ఘటనపై జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి పాఠశాల తెరిపించింది. ప్రస్తుతం విద్యార్థులు యథావిధిగా తరగతులకు హాజరవుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి అనవసర పుకార్లు, అపోహలు వ్యాపిస్తున్నాయి. పుకార్లను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం ద్వారా గందరగోళం సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ప్రజలు, తల్లిదండ్రులు ఏవిధమైన భయాందోళన లేకుండా విద్యార్థులను పాఠశాలకు పంపాలని జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది.

## వ్యాపారస్తులందరూ స్వచ్ఛతకు సహకరించాలి

హుస్నాబాద్ :అమృత్ తెలంగాణ: పట్టణంలోని వ్యాపారస్తులందరూ స్వచ్ఛతకు సహకరించాలని, స్వచ్ హుస్నాబాద్ లో భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వస్త్ర వ్యాపార యజమానులు, దుకాణ యజమానులు, ట్రేడర్స్, చికెన్ మటన్ షాప్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చికెన్,మటన్ వ్యర్థాలను సాయంత్రం వచ్చే వాహనానికి మాత్రమే అందించాలని తెలియజేశారు. పట్టణ ప్రజలందరూ బయటకు వచ్చినప్పుడు బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదని, పబ్లిక్ టాయిలెట్స్ ని వాడాలని అన్నారు. మార్కెట్ కి వెళ్లేటప్పుడు జ్యూట్ బ్యాగులు తమ వెంట తీసుకెళ్లాలని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వస్త్ర వ్యాపార సంఘం ప్రెసిడెంట్ రాజయ్య , కిరాణా వర్తక సంఘం ప్రెసిడెంట్ శ్రీధర్, అసిస్టెంట్ ఇంజినీర్ పృధ్వి, ఇన్చార్జి మేనేజర్ సంపత్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు .

# కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పంచాయతీ అడ్వాన్స్ ఇండెక్స్ ఎస్.ఎస్.జి-2025 PM జన్ మన్, DA JGUA EGS కింద అజోల్లా సాగు ఇందిరమ్మ ఇళ్లు అంశాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి



1.పీఎం జన్మన్ జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ సదస్సులు (Saturation Campaign)ఈ నెల 15 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతున్నదని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద ఆదిలాబాద్ జిల్లాలో 150 గ్రామాలు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.ఈ సదస్సుల ద్వారా గిరిజనులకు అవసరమైన అన్ని రకాల ప్రభుత్వ సదుపాయాలు ూ ఆరోగ్యం, విద్య, నివాసం, విద్యుత్, మంచినీరు, రోడ్లు తదితర రంగాల్లోూ అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందుకు సంభందిత అధికారులు తగు చర్యలు చేపట్టాలని అన్నారు

ధర్తి ఆభ జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్" కార్యక్రమం యొక్క భాగంగా ఆదిలాబాద్ జిల్లాలోని 15 గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించబడుతున్నాయని, ఈ సమావేశాలలో వివిధ రకాల దరఖాస్తులను పరిశీలించి, వాటిని నిర్ణీత కాలంలో పరిష్కరించి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ పథకం ప్రధాన లక్ష్యం ఎంపిక చేయబడిన గ్రామాల్లో అన్ని రకాల వసతులను సమగ్రంగా మెరుగుపరచడం అన్నారు.

2 అజోల్లా సాగు అనేది నీటిలో పెరిగే చిన్న ఫెర్న్ అయిన అజోల్లాను పెంచే ప్రక్రియ. ఇది పశువులు, కోళ్ళకు మంచి దాణా వరి పొలాలకు జీవ ఎరువుగా ఉపయోగపడుతుందని దీనికి సంబంధించి అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు.

అజోల్లా సాగులో ముఖ్యమైన అంశాలు:

సరైన ప్రదేశం:

అజోల్లా పెరగడానికి నీడ సూర్యరశ్మి అవసరం, కాబట్టి 30-50% సూర్యరశ్మి వచ్చే ప్రదేశం అనుకూలం.

నీటి మట్టం:

నీటి మట్టం కనీసం 5 అంగుళాలు ఉండేలా చూసుకోవాలి.

ఉష్ణోగ్రత:

20-35°C ఉష్ణోగ్రత పరిధిలో అజోల్లా బాగా పెరుగుతుంది.

pH స్థాయి:

నీటి pH స్థాయి 5 నుండి 7 మధ్య ఉండాలి.

ఆరోగ్యకరమైన అజోల్లా:

తెగుళ్ల బారిన పడకుండా ఉండటానికి 2 గ్రాముల కార్బోఫ్యూరాన్ కలిపి తాజా అజోల్లా విత్తనాలను సిద్ధం చేయాలి.

అజోల్లాను నీటిపై వేయడం:

సిద్ధం చేసిన అజోల్లా విత్తనాలను నీటి ఉపరితలంపై చల్లాలి.

నీటి మట్టం నిర్వహణ:

ప్రతిరోజూ నీటిని పోస్తూ నీటి మట్టాన్ని నిర్వహించాలి.

పంట కోత:

దాదాపు 2 వారాలలో అజోల్లా నీటి ఉపరితలంపై ఒక చాపలాగా ఏర్పడుతుంది.

అజోల్లా ఉపయోగాలు:

పశువుల దాణా:

అజోల్లాలో అధిక ప్రోటీన్ శాతం ఉండటం వలన పశువులు మరియు కోళ్ళకు మంచి దాణాగా ఉపయోగపడుతుంది.

జీవ ఎరువు:

వరి పొలాలలో కలుపు మొక్కలను అరికట్టడానికి మరియు పంట దిగుబడిని పెంచడానికి జీవ ఎరువుగా ఉపయోగపడుతుంది.

మట్టిని మెరుగుపరచడం:

అజోల్లా మట్టి యొక్క భౌతిక, రసాయన మరియు జీవ లక్షణాలను మెరుగుపరుస్తుంది, సేంద్రియ పదార్థాన్ని పెంచుతుంది.

నీటిని శుద్ధి చేయడం:

అజోల్లా నీటిలో ఉన్న నత్రజనిని గ్రహించి నీటిని శుద్ధి చేస్తుంది.

ఆహారంగా:

అజోల్లాను సూప్‌లు, బర్గర్‌లు, పాన్‌కేక్‌లు వంటి ఆహార పదార్థాల తయారీలో కూడా ఉపయోగిస్తారు.

అజోల్లా సాగుకు సంబంధించిన సూచనలు:

అజోల్లా సాగుకు తక్కువ స్థలం మరియు తక్కువ నిర్వహణ అవసరం.

భారతదేశంలో, అజోల్లా సాగును ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి.

అజోల్లాను పెంచడం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో అధిక పోషకాలున్న దాణాను పొందవచ్చు.

అజోల్లాను పెంచడం వలన పర్యావరణానికి కూడా మేలు జరుగుతుంది, ఎందుకంటే ఇది రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందని అవగాహన కల్పించారు.

3.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా కొనసాగుతున్న పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు, వెరిఫికేషన్, గ్రౌండింగ్ ప్రొసీడింగ్స్ కాపీలు మంజూరు ఇవ్వడం జరిగిందని, బేస్మెంట్ లెవెల్ అయిన వాటికి దశలవారీగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని, జూన్ 30 వరకు జిల్లాలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు,

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఇందిరమ్మ ఇండ్ల పథకం లో ఎలాంటి జాప్యం లేకుండా సమయానుకూలంగా విధులు నిర్వహించి, లక్ష్యాలను సాధించాలని సూచించారు.

అమరవీరులకు , ఇతర లబ్ధిదారులకు కేటాయించిన

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం వేగంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని , మేస్త్రీలు సరిగా పనిచేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

మొదటి విడతలో

మంజూరు అయినవి -2132

మార్కువుట్ చేసినవి -1368

బేసెమెట్ లెవెల్ -631

రూఫ్ లెవెల్ -69

RC -2

%మొత్తం -702

2వ విడతలో

మంజూరు అయినవి -6955

మార్కువుట్ చేసినవి -2298

బేసెమెట్ లెవెల్ -21

రూఫ్ లెవెల్ -0

RC -0

మొత్తం -21

1 & 2 విడతల్లో

మంజూరు అయినవి -9087

మార్కువుట్ చేసినవి -3666

బేసెమెట్ లెవెల్ -652

రూఫ్ లెవెల్ -69

RC -2

మొత్తం -723

SSG 2025 : "స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2025" (Swachh Survekshan Grameen 2025) యొక్క గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి పరిశుభ్రతను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఒక సర్వే లో భాగంగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా తాగునీరు పారిశుద్ధ్య విభాగం (DDWS) ద్వారా సర్వే నిర్వహించాలని ఈ సర్వే యొక్క ప్రస్తుత సంవత్సరం. 2025 సంవత్సరంలో ఈ సర్వే నిర్వహించబడుతుందన్నారు.

లక్ష్యం:గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య స్థితిని అంచనా వేయడం పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత మెరుగుపరచడం ఈ సర్వే యొక్క ప్రధాన లక్ష్యం.

ఈ సర్వే ద్వారా ప్రజలలో పరిశుభ్రత పారిశుద్ధ్యంపై అవగాహన పెంచడం, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేయడం వంటివి జరుగుతాయన్నారు.

పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ (PAI) గ్రామ పంచాయతీల పనితీరును అంచనా వేయడానికి గ్రామీణాభివృద్ధి, సుపరిపాలన, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో పంచాయతీల పురోగతిపై రివ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, rdo వినోద్ కుమార్, సంబంధిత జిల్లా అధికారులు , మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనదిచేయనైనద

# ఒక మనిషి మరణానికి కారణమైన వ్యక్తికి 02 సంవత్సరాల కారాగార శిక్ష మరియు 2000 రూపాయల జరిమానా విధించిన జిల్లా గౌరవ జడ్జి శ్రీమతి శ్రీవాణి గారు




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మనుషులు చనిపోతారని తెలిసి కూడా తోట చుట్టూ జియా వైర్ చుట్టి దానికి కరెంట్ సప్లై ఇచ్చి ఒక మనిషి మరణానికి కారణమైన వ్యక్తికి 02 సంవత్సరాల కారాగార శిక్ష మరియు 2000 రూపాయల జరిమానా విధించిన జిల్లా గౌరవ జడ్జి శ్రీమతి శ్రీవాణి గారు దెగావత్ శంకర్ నీలాయి పేట నివాసులు తన మొక్కజొన్న తోట చుట్టూ అడవి జంతువులు వస్తాయని జియా వైర్ తో చుట్టూ దానికి కరెంట్ సప్లై ఇచ్చాడు, ఇట్టి కరెంట్ సప్లై ద్వారా జంతువులే కాకుండా మనుషులు కూడా చనిపోతారని తెలిసి కూడా తన తోట చుట్టూ జియా వైర్ చుట్టి దానికి కరెంట్ సప్లై ఇచ్చాడు దీని వల్ల బంకోల్ల భూమేష్ నివాసము ముధోల్ అనే వ్యక్తి కాలికి ఆ వైర్ తగలడం వల్ల భూమేష్ అక్కడికక్కడే మరణించడం జరిగింది.కేసు యొక్క సాక్ష్యాలను పరిశీలించిన తరువాత ఈరోజు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్ జడ్జి కోర్ట్ నిర్మల్ జడ్జి శ్రీమతి శ్రీవాణి గారు నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు 2,000 రూపాయల జరిమానా విధించడం జరిగింది..

ఈ సందర్భంగా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ మాట్లాడుతూ... సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని ఎస్పీ తెలిపినారు.. నిర్మల్ పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్ష లు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారు.. నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. వినోద్ రావు మరియు విచారణ అధికారులు, ఇన్స్పెక్టర్లు ఎల్.జీవన్ రెడ్డి(ప్రస్తుతం డీఎస్పీ)బి. శ్రీనివాస్,ఎస్.ఐ. వి అనూష మరియు డ్యూటీ ఆఫీసర్స్ అయిన ASI - దల్లు సింగ్, ప్రభాకర్ HC, సురేష్ PC లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు

# పంచాయతీ అభివృద్ధి సూచికలపై అవగాహన..



భువనగిరి :అమృత్ తెలంగాణ: పంచాయతీ రాజ్ కమిషనర్ , జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ అభివృద్ధి సూచిక (పై 2.0)లో పేర్కొన్న అంశాలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , మండల పంచాయతీ అధికారులు కి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో గ్రామీణాభివృద్ధికి సంబంధించి క్రింది తొమ్మిది ప్రధాన అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. పేదరికరహిత జీవనోపాధి కలిగిన పంచాయతీ, ఆరోగ్యకర పంచాయతీ, టీబీ ముక్త గ్రామ పంచాయతీ, త్రాగునీటి సరఫరాలో స్వయం సమృద్ధిగల పంచాయతీ, శుభ్రమైన, హరిత పంచాయతీ, స్వయం సమృద్ధిగల మౌలిక సదుపాయాల పంచాయతీ, సామాజికంగా న్యాయంగా రక్షణ పొందిన పంచాయతీ, మంచి పాలన కలిగిన పంచాయతీ, మహిళలకు అనుకూలమైన పంచాయతీ లపై గ్రామ స్థాయిలో మొత్తం 147 సూచికలు (బైనరీ - 65, న్యూమరిక్ - 82)పై శిక్షణ శిక్షణ ద్వారా అధికారులకు పంచాయతీ అభివృద్ధి సూచిక అమలు విధానాలపై అవగాహన కల్పించారు. జాతీయ స్థాయిలో మన జిల్లా గ్రామాలు ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి సునంద , మిషన్ భగీరథ ఈఈ పి కరుణాకర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా మనోహర్ , జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు , జిల్లా సివిల్ సప్లై అధికారి డి హరికృష్ణ , డిఎల్పిఓ బి శ్రీకాంత్ రెడ్డి, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపిఓలు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ : అన్నదాతల్లో ఆనందం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసాలి పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన అదిలాబాద్ జిల్లాలోని రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వానాకాలం - 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా పెట్టుబడి సాయం కింద మంగళవారం మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 84,991 మంది రైతులకు 93.51 కోట్లు వారి ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు.

మొత్తంగా జిల్లాలో 1,68,238 మంది రైతులు 342.30 కోట్లు

కొత్తగా పట్టాలు పొందినవారు వారి బ్యాంక్ ఖాతా వివరాలు సంభందిత వ్యవసాయ విస్తరణాధికారికి ఈ నెల 20 వ తేదీ లోగా సమర్పించాలని అన్నారు.

మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారిచే జారీ చేయనైనదిచేయనైనద

# ఇందిరా మహిళా శక్తి చీరలతో చేతినిండా ఉపాధి



సిరిసిల్ల:అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తితో చేతినిండా పని కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్లలోని గణేష్ నగర్ లో ఉన్న మామిడాల నారాయణ, కొండ సుభాష్ కు మరమగ్గాల యూనిట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి మంగళవారం చీరల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు కార్మికులతో మాట్లాడారు. వేముల శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్ తదితర కార్మికులతో ప్రిన్సిపల్ సెక్రటరీ, కలెక్టర్ మాట్లాడారు. ప్రతి రోజు ఎన్ని మీటర్ల చీర ఉత్పత్తి చేస్తున్నారని? వారానికి ఎంత ఆదాయం వస్తుందని? అడిగి తెలుసుకున్నారు. చీరల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బంది ఎదురవుతున్నాయని ఆరా తీశారు. తమకు ప్రతివారం రూపాయలు 4000 నుంచి 5000 వరకు ఆదాయం వస్తుందని కార్మికులు వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికులను ఆదుకునేందుకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ఇందులో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళ శక్తి కింద చీరల ఉత్పత్తి ఆర్డర్లు అందించామని తెలిపారు. కార్మికులు, ఆసాములు కోరిన విధంగా ధర నిర్ణయించామని వెల్లడించారు.ఇందిరా మహిళా శక్తి చీరలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని కార్మికులు, ఆసాములకు దాదాపు 8 నెలల పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు. గతంలోని బతుకమ్మ చీరల బకాయిలు దాదాపు 280 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా దశాబ్దాల కల నెరవేరుస్తూ వేములవాడలో రూపాయలు 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన యార్న్ అంతా అక్కడ అందుబాటులో పెడుతున్నామని తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖ ఆర్డర్లు సిరిసిల్లకు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో కార్మికులు ఉపాధి లేక ఇబ్బంది పడేవారు అని ఇప్పుడు చేతినిండా పని ఉంటుందని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్డర్లను ఆసాములు, కార్మికులు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సెస్ పరిధిలోని బ్యాక్ బిల్లింగ్ సమస్య కోర్టు పరిధిలో ఉందని దానిపై త్వరలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు అవసరమైన ఆర్డర్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందజేస్తున్నామని తెలిపారు. కార్మికులకు ప్రతివారం రూపాయలు 4000 నుంచి 5000 వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇందిరా మహిళల శక్తి చీరల ఆర్డర్ పొందిన వారు మొదటి చీర ఉత్పత్తిని త్వరగా పూర్తి చేసి అందజేయాలని సూచించారు. రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప , హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి



తొగుట :అమృత్ తెలంగాణ: అధికారులు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురా వాలని ఆత్మకమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తొగుట రైతు వేదికలో దుబ్బాక డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, డైరెక్టర్ లకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఆత్మ కమిటీ చైర్మెన్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ అధికారులు అదు నాతన పద్ధతుల ద్వారా వ్యవసాయం గురించి అవగాహ న కల్పించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు వ్యవసాయం పై మంచి పట్టు సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి..

భువనగిరి :అమృత్ తెలంగాణ: వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వచ్చే మూడు నెలలు జాగ్రత్తగా ఉంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున కలెక్టరేట్ సమావేశం మందిరంలో మెడికల్, మండల పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ, రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తుగా ప్రణాళికలను రూపొందించుకొని అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు అందుబాటులో ఉంటూ పిచ్చి మొక్కలను, వాటర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికపుడు శుభ్ర పర్చాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బి.సి మైనారిటీ, కె.జి.బి.వి హాస్టల్స్ లో మంచి నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసి శుభ్రపరచాలన్నారు.ప్రతి శుక్రవారం రోజు ఫ్రై డే- డ్రై డే గా పాటించాలన్నారు.

ప్రతి గ్రామాలలో దోమల నివారణ కోసం ఫాగింగ్ స్ప్రే చేయాలన్నారు. ముందస్తుగా ఆయిల్ బాల్స్ ను తయారు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. మురుగు నీటి నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా దోమల నివారణ అరికట్టవచన్నారు. వాటర్ ట్యాంకుల పై కప్పు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.మెడికల్ సిబ్బంది, మండల పంచాయతీ అధికారులు సమన్వయంతో గ్రామంలో ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాలలో మంచినీటి సహాయకులు అందుబాటులో ఉండి మంచి నీటిని క్లోరినేషన్ చేసి, ట్యాంకులలో స్వచ్ఛమైన మంచి నీరును ట్యాంకులలో నింపాలన్నారు. ప్రతి గ్రామంలో ఆర్. ఓ ప్లాంట్ ఉన్నందున మంచినీటి కోసం ఆర్. ఓ ప్లాంట్ వాటర్ ను ఉపయోగించుకోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ ఆవరణ




పరిధిలో ఉన్న చెత్త , చెదారం ఎప్పటికపుడు శుభ్రపరచలన్నారు. గ్రామాలలో డ్రైనేజ్ పైప్ లీకేజీ లేకుండా చూడాలన్నారు. వైద్య సిబ్బంది రానున్న మూడు నెలలు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. త్రాగు నీటి పరిశుభ్రత , క్లోరినేషన్, పారిశుధ్య నివారణ వంటి అంశాలలో పంచాయతీ అధికారులు, గ్రామ నీటి అధికారులు చురుకుగా వ్యవహరించాలన్నారు. నీటి శాంపిల్ లను పరీక్షించి క్లోరిన్ స్థాయి చూడాలన్నారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ హాస్టల్స్, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ శోభా రాణి , జిల్లా పంచాయతీ అధికారి సునంద , జిల్లా వైద్య శాఖ అధికారి మనోహర్, మిషన్ భగీరథ అధికారి కరుణాకర్, జిల్లా వైద్య అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎం.పి. ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యాదవుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి..

భువనగిరి:అమృత్ తెలంగాణ: ఈనెల 30న ఇందిరా పార్క్ ధర్నాచౌక్ దగ్గర జరిగే యాదవుల "ఆత్మగౌరవ సభ"ను జయప్రదం చేయాలని ఓయూ జేఏసీ నేత, బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం భువనగిరి పట్టణ కేంద్రంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో బీసీల్లోనే అత్యధిక జనాభా కలిగిన యాదవులకు మంత్రి పదవి, నామినేట్ పోస్టులు కేటాయించకపోవడం తీవ్ర అవమానకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో త్యాగం చేసిన యాదవులకు న్యాయమైన వాటా దక్కాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజ్యాలను ఏలిన చరిత్ర, లాలు, ములాయం వారసత్వం కలిగిన యాదవులు పోరాటం చేయకపోతే భవిష్యత్ తరాలకు తీరని అన్యాయం చేసినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. ఇంత అన్యాయం జరుగుతుంటే యాదవులు మౌనంగా ఉండటం బానిసలతో సమానమని అన్నారు. మన న్యాయమైన వాటా కోసం ఈనెల 30న ఇందిరాపార్క్ దగ్గర జరిగే "యాదవుల ఆత్మగౌరవ సభ"ను పార్టీలు, సంఘాలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని రాజారాం యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మేకల కృష్ణ యాదవ్, గౌరె కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దేశబోయిన సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు



సురేష్ యాదవ్, యూత్ అధ్యక్షులు రేకల రమేష్ యాదవ్,పట్టణ అధ్యక్షులు మర్రి పాండు యాదవ్, కార్యదర్శి తెల్జురి శ్రీశైలం యాదవ్, నరాల రాజు యాదవ్, ఎంపీటీసీ ఉడత ఆంజనేయులు యాదవ్, సిద్ధులు యాదవ్, మండల యూత్ అధ్యక్షులు రాసాల లింగస్వామి యాదవ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి శ్రీరాం శరత్ యాదవ్, తుమ్మేటి శ్రీశైలం యాదవ్, భూషబోయిన రామకృష్ణ యాదవ్, కడారి నరేష్ యాదవ్, మచ్చ రాజు యాదవ్,గొర్ల మల్లేష్ యాదవ్, గుండబోయిన నరసింహ యాదవ్, గొర్ల వెంకటేష్ యాదవ్, మెడబోయిన మల్లేష్ యాదవ్, నవీన్ యాదవ్,అవిశెట్టి మల్లేష్ యాదవ్, కొత్త జాంగిర్ యాదవ్, నరసింహ యాదవ్ ,యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు

# భూ వివాదాలు కత్తిపోట్లు

సిరిసిల్ల : అమృత్ తెలంగాణ: రోజురోజుకు మానవత్వం మంట కలిసిపోతుంది. భూ వివాదాలు ఉమ్మడి కుటుంబాలలో చిచ్చు పెడుతున్నాయి. సొంత తండ్రి, సోదరులను హతమార్చే విధంగా ప్రేరేపిస్తున్నాయి. అమాయక ప్రజల ఆశలే ఆసరాగా పంచాయతీ పెద్దలు పూట గడుపుకుంటున్నారు. ఇలాంటి ఓ ఘటనకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేదికయ్యింది. హత్యాయత్నం కేసులో సిరిసిల్ల పోలీసులు 9 మందిని అరెస్టు చేసే రిమాండ్ కు తరలించారు. భూ వివాదం ఇద్దరు అన్నదమ్ముల కుటుంబాలను చిదిమేసింది. ఈ ఘటనలో ఓ కుటుంబం ప్రాణాల మీదకు రాగా, బంధువులతో సహా మరో కుటుంబం కటకటాల పాలయ్యింది. శాంతినగర్ లోని కొద్ది రోజుల క్రితం భూమి వివాదంలో సొంత బాబాయి తోపాటు సోదరుడిపై యువకుడు కత్తితో దాడి చేశాడు. నాలుగు రోజుల క్రితం చంద్రంపేటలోని భూ వివాదంలో సొంత బాబాయి కుటుంబం పై ఇద్దరన్నదమ్ములు కత్తులతో దాడి చేశారు.

కత్తిపోట్ల కలకలం

సిరిసిల్లలో వరస కత్తిపోట్లు కలకలం రేపుతున్నాయి ఈ మధ్యకాలంలో పట్టణంలోని శాంతినగర్ కు చెందిన కలికోట పృథ్వి అనే యువకుడు ఓ భూ వివాదంలో బాబాయి కుటుంబం పై కత్తితో దాడి చేశాడు ఈ ఘటనలో బాబాయి వెంకటేష్ చిన్నమ్మ ఏంజెల్ లకు స్వల్ప గాయాలు కాగా వారి ఏడాది కుమారుడికి తీవ్ర గాయాలు కాగా ఆ బాలుడు కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన ప్రజలు మరువక ముందే సిరిసిల్లలో మరోసారి కత్తిపోట్లు కలకలం రేపాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు చంద్రంపేటకు చెందిన కోలకాని నర్సయ్య, అంజయ్య ఇద్దరు అన్నదమ్ముల కుటుంబాల మధ్య కొంతకాలంగా భూ వివాదం కొనసాగుతోంది. ఇటీవల నర్సయ్య కొడుకు నాగరాజుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా వివాదంలో ఉన్న భూమిలో ఇల్లు కట్టుకుందామని చదును చేయడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో అంజయ్య అతని కొడుకు పర్షరాములు ఆ భూమిలో తమకు వాటా ఉందని గొడవకు దిగారు. ఆ గొడవ కాస్త చిలికి చిలికి గాలి వానగా మారి కత్తిపోట్లకు దారి తీసింది.

పథకం ప్రకారమే హత్యాయత్నం

తన బాబాయి అంజయ్యతో వివాదంలో ఉన్న భూమి తమకు చెందాలంటే తమ బాబాయి కుటుంబాన్ని హతమార్చాలని నాగరాజు అతని సోదరుడు శ్రీనివాస్ ముందుగానే పథకం వేసుకున్నారు. హత్య చేయడం కోసం ముందుగానే కత్తులు తీసుకువచ్చి ఇంట్లో పెట్టుకున్నారు. శనివారం భూమి దగ్గర జరిగిన గొడవ పెద్దది చేసి నాగరాజు అతని సోదరుడు శ్రీనివాస్ తమ కుటుంబంతో సహా అంజయ్య అతని కుమారుడు పర్షరాములుపై దాడికి దిగారు. ముందుగానే




పథకం ప్రకారం తెచ్చుకున్న కత్తులతో నాగరాజు మామ వేములవాడ రూరల్ మండలం మారుపాక కు చెందిన వేముల భూమయ్య అతని కుమారులు నాగరాజు, ప్రశాంత్, బామ్మర్ది మల్లేశం సహకారంతో కత్తులతో దాడికి చెయ్యగా, అంజయ్యకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఆయన కుమారుడు పర్షరాములుకు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు వెంటనే సిరిసిల్ల ప్రధాన ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం పర్షరాములు పరిస్థితి విషమంగానే ఉంది.

9 మంది అరెస్ట్, రిమాండ్

ఈ ఘటనపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి తొమ్మిది మందిపై కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ వెల్లడించారు. ఈ కేసులో కోలకాని శ్రీనివాస్, నాగరాజు ఇరువురి భార్యలు మమత, మంగవ్వ, తల్లి ఎల్లవ్వ, మామ వేముల భూమయ్య, బావమరుదులు నాగరాజు, ప్రశాంత్, భూమయ్య బావమరిది మల్లేశంలపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఆయన తెలిపారు.

ఫలించని పంచాయతీలు

గత కొన్ని ఏళ్లుగా కొలకాని నర్సయ్య, అంజయ్య ఇరువురు అన్నదమ్ముల మధ్య వారసత్వంగా వచ్చిన భూముల విషయంలో గొడవ జరుగుతున్నాయి. కొన్నేళ్ల క్రితం నర్సయ్య మరణించగా అప్పటి నుండి ఆయనకుమారులు, సోదరుడు అంజయ్య కుటుంబం మధ్య భూ వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తమ ఇండ్ల వద్ద ఉన్న 13 గుంటల భూమి విషయంలో ఇరు కుటుంబాల మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలోఅదేవార్డుకు చెందిన కొంతమంది పెద్దమనుషులను ఇరుకుటుంబాలు ఆశ్రయించగాఆ పెద్దమనుషులు పంచాయతీలు జరుగుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంలో నాగరాజు సిరిసిల్ల పోలీసులను కూడా ఆశ్రయిం చినట్లు తెలిసిందిపెద్ద మనుషుల సమక్షంలో భూవివాదం పరిష్కరించుకోవాలని ఇరు కుటుంబాలకు పోలీసులు సూచించగా, పెద్దమనసులుపంచాయతీని వాయిదా వేస్తూ వచ్చినట్లు సమాచారం.పెద్దమనుషుల నిర్లక్ష్యం వల్లనే ఇరు కుటుంబాల మధ్యఈ దారుణ జరిగిందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# కెల్విన్ క్లైయిన్ ఇన్నర్‌తో రెచ్చిపోయిన బ్యూటీ



కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు. కానీ బాలీవుడ్ లో కపూర్‌ల కుటుంబంతో సంబంధం లేకుండానే మరో కపూర్ గాళ్ నటిగా రాణిస్తోంది. ఫ్యాషన్ అండ్ మోడలింగ్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీ భవిష్యత్ లో పెద్ద స్టార్ అవ్వాలని కలలు గంటోంది. ఇక ఆకాంక్ష సోషల్ మీడియా పోస్టులకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఆకాంక్ష రంజన్ కపూర్ బాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్. గిల్టీ (2020) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ బ్యూటీ ఆరంగేట్రమే ఫిల్మ్‌ఫేర్ అవార్డుల నామినేషన్‌ను అందుకుంది. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రే (2021)తో ఓటీటీ రంగంలోకి ప్రవేశించింది. ఆకాంక్ష తండ్రి శశి రంజన్ అనుష్క రంజన్ అనే అక్క ఉంది. తను కూడా నటి. జమ్నాబాయి నర్సీ స్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆకాన్షా విస్లింగ్ వుడ్స్ నుండి యాక్టింగ్ డిప్లొమాను అభ్యసించింది. .సింగిల్ గానా? ఆకాంక్ష కపూర్ తన కెరీర్‌ను 2019లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ డీకోడెడ్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత 'తేరే దో నైనా' అనే మ్యూజిక్ వీడియోలో అపరశక్తి ఖురానాతో కలిసి కనిపించింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ చిత్రం గిల్టీతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో అత్యాచార బాధితురాలిగా కనిపించింది. ఆకాంక్ష నటనకు ఉత్తమ సహాయ నటి (మహిళ)గా నామినేషన్ దక్కించుకుంది. తర్వాత 2021 నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రేతో తన వెబ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. ఈ సిరీస్‌లో హర్షవర్ధన్ కపూర్ సరసన కనిపించింది. ఆమె తదుపరి సంగీత వీడియో 'హమ్ హి హమ్ దే'లో ఆషిమ్ గులాటీతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాజ్‌కుమార్ రావ్, రాధికా ఆప్టే మరియు హుమా ఖురేషీలతో కలిసి 'మోనికా, ఓ మై డార్లింగ్'లో కనిపించింది. ఆకాంక్ష నటించిన రెండవ చిత్రమిది. ఇది విమర్శకులు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆకాంక్ష నటిగా షైన్ అయింది. తనకంటూ ఓ ప్రత్యేక మార్గాన్ని ఏర్పరుచుకునేందుకు ఆకాంక్ష హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం మాయా వన్ అనే చిత్రంలో నటిస్తోంది.

# మడత పడిన నడుముతో దేవియాని గ్లామర్ ట్రీట్

ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఇన్‌స్టాగ్రామ్‌లో సోషల్ మీడియా యాక్టివిటీతో ఎప్పుడూ ఫోకస్‌లో ఉండే నార్త్ బ్యూటీ దేవియాని శర్మ తాజాగా షేర్ చేసిన గ్లామర్ ఫొటోలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. ఆమె ఫాలోవర్లకు అందించిన ఈ లుక్‌కు నెటిజన్లు ఫిదా అయిపోయారు. ఎర్ర రంగు బ్లౌజ్, ఆకుపచ్చ చీరతో సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన దేవియాని తన గ్లామర్ లుక్‌తో ఫోటోషూట్‌కి కొత్త డెఫినిషన్ ఇచ్చింది. ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఫొటోలు చూసిన నెటిజన్లు 'ఫైర్' కామెంట్లతో ఫుల్ ట్రెండ్‌లోకి తీసుకొస్తున్నారు. దేవియాని శర్మ మొదటగా యూట్యూబ్ వెబ్ సిరీస్‌లతో వెలుగులోకి వచ్చారు. 'సేవ్ ది టైగర్స్', 'సైతాన్', వంటి వెబ్ కంటెంట్ ప్రాజెక్టుల్లో ఆమె నటనకు మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా సైతాన్ సిరీస్‌లో ఆమె పోషించిన ఇంటెన్స్ క్యారెక్టర్‌కు సంబంధించిన లుక్స్, యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దేవియాని ఏ పాత్రలోనైనా ఒదిగిపోయే నైపుణ్యం ఉండటంతో ఆమెకు వరుసగా అవకాశాలు వచ్చాయి. వెబ్ సిరీస్‌లతో పాటు సినిమాలపై కూడా ఫోకస్ పెడుతున్న దేవియాని త్వరలో టాలీవుడ్‌లో ఒక మంచి పాత్రతో




రాబోతున్నట్లు సమాచారం. తెలుగులో ఆమెకు పూర్తి స్థాయి గ్లామర్ రోల్స్‌తో పాటు పెర్ఫార్మెన్స్‌ను హైలైట్ చేసే పాత్రలపై ఆసక్తి ఉంది. ఈ మధ్య వచ్చిన ఓ ఫోటోషూట్‌లో కూడా ఆమె స్టన్నింగ్‌గా కనిపించడం చూస్తే, స్టార్ ఇమేజ్ కోసం ఎలా ప్లాన్ చేసుకుంటున్నదో అర్థమవుతోంది. ఇటీవల ఆమె పుట్టినరోజు సందర్భంగా చాలా సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియాలో విషెస్ చెబుతుండగా, ఆమె పోస్ట్ చేసిన స్టైలిష్ లుక్స్‌కి హృదయాలే పెట్టేశారు. దేవియాని సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే బ్యూటీ. ఇన్‌స్టా రీల్స్, ట్రెండింగ్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటూ కెరీర్ పరంగానూ ముందుకు సాగుతోంది.

# ఆలయంలో జరిగే ప్రోగ్రాంకు వచ్చి స్పృహ తప్పిన హీరో విశాల్

తాజాగా ఒక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన విశాల్ ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అసలేమైంది? అన్న వివరాల్లోకి వెళితే. తమిళ సినీ నటుడు విశాల్ అనారోగ్యానికి గురయ్యారు. దేవాలయంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన.. ఉన్నట్లుండి ఒక్కసారిగా వేదికపై స్పృహ తప్పి పడిపోవటంతో కలకలం రేగింది. ఆ వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. ఇటీవల కాలంలో ఆయన ఆరోగ్యంపై పలు వార్తలు వస్తున్న వేళ.. తాజాగా ఒక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన విశాల్ ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అసలేమైంది? అన్న వివరాల్లోకి వెళితే.. తమిళనాడులోని విల్లుపురం జిల్లాలోని కూవాగంలోని కూత్తాండవర్ ఆలయంలో చిత్తిరై వేడుకల్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి ట్రాన్స్ జెండర్లకు మిస్ కూవాగం 2025 పోటీల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో విశాల్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కార్యక్రమం జరుగుతుండగా ఒక్కసారిగా విశాల్ స్పృహ తప్పి పడిపోయారు. దీంతో అక్కడి వారిలో ఆందోళన నెలకొంది. వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. అయితే.. ఆయన ఆహారం తినకపోవటం వల్లే నీరసానికి గురై.. స్పృహ తప్పినట్లుగా తెలుస్తోంది. అక్కడే ఉన్న తమిళనాడు మాజీ మంత్రి పొన్ముడి ఆయన్ను ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేశారు. దీంతో విశాల్ కోలుకున్నారు. అరగంట తర్వాత తిరిగి కార్యక్రమానికి హాజరు కావటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల మదగజ రాజా సినిమా ప్రమోషన్స్ లోనూ విశాల్ నీరసంగా కనిపించటం.. దానికి సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయ్యాయి.




# పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!




'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది 'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా? ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com